


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 92 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 19 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త.. తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర



- ప్రతికూల వాతావరణంతో నిలిచిన వైష్ణో దేవి యాత్ర పునఃప్రారంభం
- గురువారం ఉదయం నుంచి భక్తులకు అధికారుల అనుమతి
- హెలికాప్టర్ సేవలు కూడా తిరిగి మొదలు
- తొలిరోజే 3,500 మందికి పైగా భక్తుల దర్శనం
- నవరాత్రుల నేపథ్యంలో భారీగా తరలివస్తారని అంచనా

ఢిల్లీ : వరుస అంతరాయాల అనంతరం శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర ఈ రోజు తిరిగి ప్రారంభమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా బుధవారం నిలిపివేసిన యాత్రను, వాతావరణం మెరుగుపడటంతో అధికారులు పునరుద్ధరించారు.

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల



- వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం
- సగటు జీఎస్టీ రేటు 11 శాతం నుంచి 9 శాతానికి తగ్గే అవకాశం
- చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి 18 శాతానికి భారీగా తగ్గింపు
- కంపెనీలు ప్రయోజనాన్ని బదిలీ చేస్తేనే వినియోగదారులకు పూర్తి లాభం

## బాబోయ్.. మళ్లీ మొదలైన కుండపోత వాన.! హెచ్చరికలు జారీ



హైదరాబాద్, : హైదరాబాద్ మహానగరాన్ని వానలు వదిలేలా కనిపించడం లేదు. బుధవారం కురిసిన వానకే నగరవాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. గంట వ్యవధి లోనే 10 సెం. మీలకు పైగా వర్ష పాతం నమోదైంది. దీంతో భారీగా వరద నీరు రోడ్లపై నిలిచింది. చాలా చోట్ల ఇళ్లలోకి కూడా నీరు వచ్చి చేరింది. ఇక గురువారం (సెప్టెంబర్ 18) సాయంత్రం నుంచి మిగతా.. 2లో

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర



- గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- నాసిరకం మద్యం సరఫరాతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆరోపణ
- కొత్త మద్యం పాలసీ చాలా పారదర్శకంగా ఉందని వ్యాఖ్య

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా.. 2లో

# డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

- ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి
- తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం
- ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు
- రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారు
- కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుంది
- ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుంది




రైట్ లీడర్, రైట్ టైమ్.. 2047లో ఫస్ట్ ప్లేస్‌లో భారత్:: సీఎం

అమరావతి, : జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే మిగతా.. 2లో

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ



- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి

# రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

**పేదరికం లేకుండా చేసేందుకు కొత్త ఆయుధం పట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి!**

- విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం
- రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదు
- విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరాం
- ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు
- డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తాం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కొత్త ఆయు ధంగా విద్య తప్ప మరో ఆయుధం లేదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదిక రూపకల్పన పైన మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయి పరిస్థితులకు, భవిష్యత్తు అవసరాలకు మిగతా.. 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది : మంత్రి సీతక్క



2లో

- ప్రజల సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయమన్న మంత్రి
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆగ్రహం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని ధ్వజం

# చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

- పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారని సూటి ప్రశ్న
- తమ హయాంలో 31 లక్షల పట్టాలిస్తే, ఇప్పుడు వాటిని లాక్కుంటున్నారని ఆరోపణ
- మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని నిలదీత
- ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు



ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్ర బాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభు త్వం కాదని, వారికి ఉన్న వాటిని లాక్కునే 'రద్దుల ప్రభు త్వం' అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన విడుదల చేసిన మిగతా.. 2లో

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?



2లో

- సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు
- మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు
- నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు.
- ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు




- బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు
- దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ
- నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే
## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది.ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది.అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాబోయ్.. మళ్లీ మొదలైన
## కుండపోత వాన.! హెచ్చరికలు జారీ

మొదటి పేజి తరువాయి

నగర వ్యాప్తంగా భారీ వర్షం మళ్లీ మొదలైంది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి మనుషులు గల్లంతవుతున్నారు. ఉదయం నుంచి ఎండగా ఉన్నా.. మధ్యాహ్నం ఉంచి సడెన్‌గా భారీ వర్షం కురుస్తుంది. ఎల్బీ నగర్, వనస్థలిపురం, నాగోల్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండటంతో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఇవాళ సాయంత్రం మొదలైన వర్షం రాత్రికి సిటీ మొత్తానికి వ్యాపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ రాత్రి కూడా కుండపోత వర్షం తప్పేలా లేదని జనాల్లో ఆందోళన మొదలైంది. దీంతో ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు త్వరగా వెళ్లడం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు బుధవారం కూడా సాయంత్రం 6.30 గంటల నుంచే నగరంలో వర్షం మొదలై అర్ధరాత్రి వరకు నాన్?స్టాప్‌గా?వాన కురిసింది. ముషీరాబాద్‌లో అత్యధికంగా 18.43 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సికింద్రాబాద్‌లో 13 సెం.మీ, శేరిలింగంపల్లిలో 12.6 సెం.మీ, చందానగర్‌లో 11.2 సెం.మీ, లింగంపల్లిలో 10.7 సెం.మీ, జూబ్లీహిల్స్‌లో 8.9 సెం.మీ, ఖైరతాబాద్‌లో 8.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. నగరంలోని రోడ్లన్నీ వాన నీటితో మునగడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని జనం నానాఇబ్బందులు పడ్డారు.

## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త..
## తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర

మొదటి పేజి తరువాయి

దీంతో భక్తులు, స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.గురువారం ఉదయం 6 గంటల నుంచే యాత్రకు భక్తులను అనుమతించారు. బేస్ క్యాంప్ నుంచి ఆలయం వరకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర మండలి (%ూవీఎఋాదీ%) అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలను కూడా తిరిగి ప్రారంభించారు. తొలిరోజే 3,500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఉదయం నుంచి భక్తుల రాక నిరంతరాయంగా కొనసాగుతోందని వారు వెల్లడించారు.గతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ యాత్రకు పలుమార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. ఆగస్టు 26న యాత్రను నిలిపివేసిన రోజే, మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత 22 రోజుల విరామం అనంతరం నిన్న యాత్రను పునరుద్ధరించినా, వాతావరణం మళ్లీ క్షీణించడంతో వెంటనే నిలిపివేయాల్సి వచ్చింది. ఈ నెల 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని ఆలయ మండలి అంచనా వేస్తోంది. “యాత్ర పునఃప్రారంభం కావడం మనందరి విశ్వాసానికి, దృఢ సంకల్పానికి నిదర్శనం. భక్తుల భద్రత, సౌకర్యాలకే మా ప్రథమ ప్రాధాన్యత” అని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లోని ఓ అధికారి వ్యాఖ్యానించారు. యాత్ర సజావుగా సాగేందుకు భక్తులు అన్ని మార్గదర్శకాలను, వాతావరణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆలయ మండలి విజ్ఞప్తి చేసింది.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్..
## అండగా ఉంటామని హామీ

కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. “నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ...
## 5 రాష్ట్రాల్లో సోదాలు

ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్



డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏపీ, తెలంగాణ సహా మొత్తం ఐదు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తుండటం కలకలం రేపుతోంది. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న నిందితుల సంస్థలు, వారి కార్యాలయాలే లక్ష్యంగా ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లోని దాదాపు 20 ప్రదేశాలలో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేసేందుకు ఈడీ ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసును ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న విషయం తెలిసిందే. సిట్ ఇప్పటివరకు ఈ కేసులో 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా గుర్తించింది. వీరిలో 12 మందిని అరెస్టు చేయగా, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, పైలా దిలీప్ బెయిల్‌పై విడుదలయ్యారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మిథున్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు సహా మిగిలిన 8 మంది నిందితులు ఇంకా జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే, ఇప్పుడు ఈడీ కూడా రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

మొదటి పేజి తరువాయి



తగి నట్టుగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ఇది దేశానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు విద్యావేత్తలకు సూచించారు.

రాష్ట్ర విద్యా విధానంపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి వద్ద జ్ఞానం లేదని, జ్ఞానం ఉన్నచోట భాష లేదని, ఆ రెండు ఉన్నవాళ్ల వద్ద నైపుణ్యాలు లేవని ఈ మూడింటి మేళవింపుగా విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదన్నారు.

### విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు నిర్ణయం

ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు భూములను, నిధులను పంచితే ఇప్పుడు తమ దగ్గర పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవని ప్రస్తుత కాలంలో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరొక ఆయుధం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యా ప్రమాణాలు పెరగలేదన్న సీఎం రేవంత్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదన్నారు. దేశ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీగా అందుబాటులోకి వచ్చినా, విద్య ప్రమాణాలు ఆ స్థాయిలో పెరగలేదని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

సబ్ కమిటీలుగా ఏర్పడి తెలంగాణా విద్యా పాలసీ తయారు చెయ్యాలన్న సీఎం

ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, ప్రైవేట్ బడులలో నర్సరీ నుంచి తరగతులు ఉంటే, ప్రభుత్వ పాఠశాలలలో ఒకటవ తరగతి నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయి అని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి నర్సరీ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యల పై సబ్ కమిటీలుగా ఏర్పడి ఉత్తమ డాక్యుమెంట్ ను రూపొందించాలన్నారు.

2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం

సిలబస్ వనరుల సమీకరణ విధానం అమలు పైన స్పష్టత అవసరమని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తామని తెలిపారు విద్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతుల మెరుగుదలకు నిధులను కేటాయించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరామని కూడా ఆయన పేర్కొన్నారు.

# డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

మొదటి పేజి తరువాయి




ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మద్యం స్కాంలో
## వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోందని, త్వరలోనే అన్ని వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై జరిగిన చర్చలో వైసీపీ ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. మద్యం విషయంలో గత ప్రభుత్వం అంతా మంచి చేసిందని వైసీపీ నేతలు చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. “గత ఐదేళ్లలో నాసిరకం మద్యం తాగి ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. దీనిపై సిట్ విచారణ కొనసాగుతోంది, నిజానిజాలు త్వరలో తేలుతాయి” అని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం విధానం అత్యంత పారదర్శకంగా ఉందని మంత్రి తెలిపారు. “మద్యాన్ని మేం ఎప్పుడూ ఆదాయ వనరుగా చూడలేదు. మా విధానం ఎంత పారదర్శకంగా ఉందంటే, పక్క రాష్ట్రాలు కూడా దానిపై అధ్యయనం చేస్తున్నాయి. మద్యం దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే తొలిసారి జరిమానా, రెండోసారి లైసెన్స్ సస్పెండ్ చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సరఫరాను పర్యవేక్షించడానికి పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం” అని వివరించారు. నాసిరకం మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అయితే, రాష్ట్రంలో మద్యం కారణంగా మరణించినట్లుగా ఇప్పటివరకు ఎక్కడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన సభకు తెలియజేశారు.

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?

రష్యా చమురు కొంటున్నామనే కారణంతో భారత్ పై గత కొంతకాలంగా సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు. భారత్ తో వాణిజ్య చర్చలు ప్రారంభించిన తర్వాత వేగంగా మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు చేశారు. దీంతో భారత్ కు భారీ ఊరట లభించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ కీలక విషయాలు వెల్లడించారు. భారత వస్తువులపై విధించిన జరిమానా సుంకాలను అమెరికా త్వరలో ఉపసంహరించుకుంటుందని, రాబోయే వారాల్లో ప్రతీకార సుంకాలను కూడా సడలిస్తుందని కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీంతో అధిక సుంకాల వల్ల దెబ్బతిన్న ఎగుమతిదారులకు ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టులో అమెరికా విధించిన 25శాతం జరిమానా సుంకాన్ని నవంబర్ చివరి నాటికి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జరిమానా సుంకం , ప్రతీకార సుంకంపై రాబోయే రెండు నెలల్లో ఒక పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నట్లు నాగేశ్వరన్ తెలిపారు. ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇలా మొత్తం సుంకాల వివాదం రాబోయే 8-10 వారాల్లో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అయితే ఇది తన వ్యక్తిగత అంచనా అని, అధికారిక హామీ ఆధారంగా కాదన్నారు. భారతదేశ ప్రధాన వాణిజ్య సంధానకర్త, వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్, దక్షిణ,మధ్య ఆసియాకు అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్‌ను ఢిల్లీలో కలిసిన నేపథ్యంలో ఈ ప్రకటన రావడం విశేషం. ట్రంప్ విధించిన రెట్టింపు పన్నుల వల్ల కొన్ని భారతీయ ఉత్పత్తులు 50 శాతం వరకు సుంకాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, కొన్ని ఆహార ఉత్పత్తులు వంటి శ్రమతో కూడిన రంగాలలో ఎగుమతిదారులకు మార్జిన్‌లను తగ్గించింది. ఇప్పుడు ట్రంప్ పాక్షికంగా అయినా వెనక్కి తగ్గడం వల్ల ఖర్చు ఒత్తిళ్లు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అలాగేభారత్ చర్చల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, అమెరికా దేశీయ రాజకీయ లెక్కలు కూడా ఫలితంలో కీలకంగా మారాయని అధికారులు అంగీకరిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు
## ప్రభుత్వం చర్యలు చేపడుతోంది: మంత్రి సీతక్క



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆమె అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆమె విమర్శించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. “ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది” అని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

# చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

మొదటి పేజి తరువాయి

ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?” అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన “పేదలందరికీ ఇళ్లు” కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు.లబ్ధిదారులకు అందించిన ఆర్థిక చేయూత గురించి కూడా జగన్ ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1.8 లక్షల సాయానికి అదనంగా, తమ ప్రభుత్వం అనేక విధాలుగా ఆదుకుందని చెప్పారు. సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకే



అందించి, ఉచితంగా ఇసుక సరఫరా చేసి, పావలా వడ్డీకే రుణాలు ఇప్పించి ప్రతి ఇంటి నిర్మాణానికి అండగా నిలిచామని గుర్తుచేశారు. కేవలం ఇళ్లు కట్టడమే కాకుండా, ఆ కాలనీలలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ. 3,555 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.తమ హయాంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి టీడీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే ‘సామాజిక అసమతుల్యత’ వస్తుందంటూ కోర్టుల ద్వారా స్టేలు తెచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇళ్లు కట్టని స్థలాలను వెనక్కి తీసుకుని, వాటిని ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల కోసం కేటాయిస్తామని ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పేదల పక్షాన న్యాయపోరాటం చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలకు దిగుతామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## ప్రజల హక్కులు గౌరవిస్తేనే సుస్థిరత

ఇటీవల కాలంలో మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాలలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా నేపాల్‌లో ప్రజల తీవ్ర ఆందోళనల మధ్య ఆ దేశ ప్రధానమంత్రి రాజీనామా చేయవలసి వచ్చింది. దానికంటే ముందు బంగ్లాదేశ్‌లో కూడా అలాంటి ఆందోళనల మధ్య ఆ దేశ ప్రధాని రాజీనామా చేసి, భారతదేశంలో తలదాచుకోవాల్సి వచ్చింది. కొన్ని సందర్భాలలో ఆందోళనలు అరాచకరూపం కూడా తీసుకున్నాయి. ఈ ఆందోళనల వెనక ఉన్న ప్రధానమైన కారణం ఆ దేశ ప్రజల సమస్యలు పెరగడం, వాటిని పరిష్కారం చేయకపోగా, ఆయా పాలకులు ప్రజల అసంతృప్తిని అణచివేయడానికి చేసే ప్రయత్నాలే ప్రధానంగా కనపడతాయి. నేపాల్‌లో వాస్తవంగా గత దశాబ్దంన్నర కాలంలో చాలా చ్కైతన్యవంతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం వైపుగా ఆ దేశం అడుగులు వేసింది. సాయుధ పోరాట మార్గాన్ని వదిలి మావోయిస్టు పార్టీ కూడా ప్రధాన జీవన స్రవంతిలో కలిసి ఎన్నికలలో భాగస్వాములు కావడం వంటి అనేక పరిణామాలు ఆ దేశంలో చోటుచేసుకున్నాయి. అయితే వరుసగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమయ్యాయి. దీనికి తోడు ప్రజల అసంతృప్తిని అణచివేయడానికి తీవ్ర నిర్బంధ చర్యలకు కూడా పాల్పడ్డాయి. చివరకు సోషల్ మీడియా మీద కూడా నిషేధం విధించడంతో ప్రజల అసంతృప్తి కట్టలు తెంచుకుంది. అప్పటిదాకా ఓర్పుతో ఉన్న ప్రజానీకం ఒక్కసారిగా రోడ్లమీదకు వచ్చి తిరగబడింది. అది హింసా రూపం కూడా తీసుకుంది. దాదాపు ఇలాంటి పరిణామాలే బంగ్లాదేశ్‌లో కూడా గత సంవత్సరం చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా మన దేశంలోని పాలకులు ఈ పరిణామాల నుంచి నేర్చుకోవలసిన విలువైన పాఠాలు ఉన్నాయి. నేడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనతో దేశ ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక అసమానతలు, పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగం, గిట్టుబాటు ధర, మహిళలపై అత్యాచారాలు, పరస్పర అపనమ్మకాలు వంటివి ఈ రోజు దేశంలో నిత్యకృత్యమయ్యాయి. ఇవన్నీ పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితాలే. వివిధ తరగతుల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని అణచివేయడానికి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తోంది. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను సుదీర్ఘకాలం పాటు విచారణ చేపట్టకుండా జైల్లో నిర్బంధించిన ఉదంతాలు ఉన్నాయి. ఇవన్నీ దేనికి సంకేతాలుగా నిలుస్తున్నాయి అన్నది పరిశీలిస్తే నేడు దేశంలో నెలకొన్న వాతావరణం అవగతమవుతుంది. ఇన్ని తీవ్ర సమస్యలు ఉన్నా మన దేశంలో పొరుగు దేశాలలో లాగా ఆందోళనలు ఎందుకు జరగడం లేదు అన్న సందేహం సహజంగానే కలుగుతుంది. దీనికి ప్రధాన కారణం ప్రజలలో అసంతృప్తి లేకపోవడం మాత్రం కాదు. దీనికి భిన్నంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ తాజాగా పేర్కొన్నట్లు మన రాజ్యాంగం విశిష్టతే దీనికి ప్రధాన కారణం. భారతదేశ రాజ్యాంగంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య హక్కులు వంటివి అనేకం ఉన్నాయి. అలాగే అత్యంత విలువైన ఓటు హక్కును కూడా మన రాజ్యాంగం కల్పించింది. వీటి ద్వారా ప్రజలు తమ అసంతృప్తిని ఎన్నికల సందర్భాలలో తమకు నచ్చని ప్రభుత్వాలను మార్చేసే రూపంలో వ్యక్తం చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇప్పటి వరకూ ఈ హక్కులు ఎంతో కొంత మేరకు కొనసాగడం వల్లనే మన దేశంలో అటువంటి అరాచకాలు, ఆందోళనలు జరగలేదు. కానీ పరిస్థితి ఎల్లకాలం ఇలాగే ఉంటుందని అనుకోలేమని కొన్ని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలలోని పాలక పార్టీలు.. ప్రజల అసంతృప్తిని అణచి వేయడానికి తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయి. కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా సెక్షన్ 144, సెక్షన్ 30 వంటివి నిరవధికంగా కొనసాగిస్తున్నాయి. సభలకు, ప్రదర్శనలకు, నిరసనలకు సైతం అనుమతులు నిరాకరిస్తున్నారు. ప్రజలు తమ అసంతృప్తిని వెలిబుచ్చే గొప్ప ప్రజాస్వామ్య అవకాశం మన దేశంలో ఎన్నికల వ్యవస్థ కల్పించింది. దీన్ని కూడా పూర్తిగా నిలిపివేయడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతోంది. ఎన్నికల కమిషన్ నియామక ప్రక్రియనే పూర్తిగా మార్చేసి, తమకు అనుకూలమైన వారిని నియమించుకొని, స్వతంత్రంగా ఉండవలసిన ఆ కమిషన్‌ను తన గుప్పెట్లో పెట్టుకుంది. అయినా గెలుస్తామనే నమ్మకం లేక ఓటర్లను డబ్బు, మతం, కులం పేరుతో తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇంకా గెలుపుపై నమ్మకం కుదరకపోవడంతో తమకు రావనుకునే ఓట్లను తొలగించే పనికి కూడా పూనుకుంది. బిహార్ రాష్ట్రంలో తాజాగా జరుగుతున్న ఎన్నికల సవరణ ఇందులో భాగమే. కొత్త ఓటర్లను చేర్చడం, పాత ఓటర్లను తొలగించడం వంటి చర్యల ద్వారా ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేలా ఎలా వ్యవహరించారో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ పార్లమెంటు స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గ ఉదాహరణ ఇటీవలే వెలుగులోకి వచ్చింది. ఇలాంటివి దేశంలో చాలా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై స్పందించి, జరిగిన తప్పులను ఆమోదించి, సరిచేయవలసిన ఎన్నికల కమిషన్, ఆ పని చేయకపోగా తిరిగి ప్రశ్నించిన వారిపై ఎదురు దాడికి దిగడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి.






## క్రీడాకారులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లెకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే ప్రతి విద్యార్థి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని చెప్పారు. చదువులో, ఆటలలో ప్రతి విద్యార్థిని ముందు ఉండాలని కోరారు. ఉర్దూ పాఠశాలకు ఆట స్థలం లేక పోయిన 5 మంది విద్యార్థులు ఆటలలో రాణించడం సంతోషకరమని చెప్పారు. జీవితంలో చదువుతో పాటు క్రీడల్లో అనేది కూడ ముఖ్యం అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని తెలిపారు. పట్టుదల, లక్ష్యం, అంకితభావం ఉండాలని సూచించారు. క్రీడల్లో రాణించడం వలన ఉద్యోగాలు వస్తాయాని చెప్పారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు రెండవ స్థానంలో రాణించడం సంతోషకరమని చెప్పారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన బిందు మాధవి, మన్సూర్, నూరుల్లా, ఉమర్, ఆర్తికాలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, జబిబుల్లా, పీరా సాహెబ్, వేమా కుమార్, సేవా దల్ అధ్యక్షుడు రఫీ, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, పిఇటి షాహీన్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ

## ఆత్మకూర్ మండల అధ్యక్షుడిగా కలకోట్ల రాజేష్

### ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్





ఆత్మకూర్/ కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడిగా కలకోట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల గణేష్ నియమితులయ్యారు. ఈ నియామకాలను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా కలకోట్ల రాజేష్, వేల్పుల గణేష్ మాట్లాడుతూ "మా నియామకానికి తోడ్పడిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య , హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్ లకు ధన్యవాదాలు" తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉచ్చత శ్రీకాంత్, విసంపెల్లి నగేష్, నెహ్రూ నాయక్, మహానగర వరంగల్ జిల్లా అధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు, ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, పరకాల మండల అధ్యక్షుడు రత్న ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన రాజు, దామెర అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై

## ప్రతిపక్షాలు దుష్ప్రచారం మానుకోవాలి

### ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూర్/కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆత్మకూర్ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని అప్పుల పాలు చేశారని వారిని ప్రజలు తరిమి కొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పై అసత్య ప్రకటనలు మానుకోవాలని రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించింది కేంద్ర ప్రభుత్వం బిజెపి అయితే ,కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం సరికాదన్నారు ,బిజెపి బిఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నారని ,ప్రజా ప్రభుత్వంలో వారికి ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు యూరియా కొరత విషయంలో బిజెపి ఎంపీ బహిరంగంగా చెబుతుంటే కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేయడం సరికాదన్నారు బిజెపి బిఆర్ఎస్ నాయకుల డ్రమాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని , మా ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ నిలదీస్తామని తెలిపారు పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు నాయకులు పరకాల రేవూరి ప్రకాష్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది వారి విజ్ఞతకే వదిలిస్తున్నామని రాబోయే స్థానిక ఎలక్షన్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచి, ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఎంపీపీలు ,జిల్లా పరిషత్ చైర్మన్ ల,ను కైవాసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని ఆయన తెలిపారు.

## జర్నలిస్ట్ సురేష్ ను పరమార్శించిన రేవూరి జలంధర్ రెడ్డి



ఆత్మకూరు/ కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సముద్రాల సురేష్ తల్లి సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ జిల్లా నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి గురువారం సందర్శించి మృతి చెందిన సుగుణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జర్నలిస్ట్ లు సముద్రాల విజేందర్,కందకట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





ఆత్మకూర్/ కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహరాములు కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నేడు వారి కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి



పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చూపేందుకే ప్రజా దర్బార్ అనిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా కార్యాలయానికి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పలకరించారు అనంతరం ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు పెద్ద ఎత్తున ప్రజా దర్బార్ కుతీసుకువచ్చారు. బీటెక్ రవి ప్రజలతో నేరుగా సమావేశమై, వారి సమస్యలను ఓర్పుగా విని, తగిన పరిష్కార మార్గాలను సూచించి, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ "ప్రజా దర్బార్ అనేది ప్రజలతో నేరుగా కలిసే వేదిక. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలు పరిష్కరించడం కూటమి ప్రభుత్వం ధ్యేయం" అని అన్నారు. ఎవరికి ఏ సమస్య తలెత్తిన అందుబాటులో ఉండి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నన్న కాలనీ ఇళ్లను సందర్శించిన

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి




పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జగన్ కట్టిన జగన్నన్న కాలనీలు ఇళ్ళు ఇవే 25% కూడా పూర్తి చేయలేదు పులివెందుల ప్రజల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు అనే సాకుతో పులివెందుల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశాడు ఎమ్మెల్యే హోదాలో అయిన వెళ్ళాలి కదా అది చేయడు పులివెందుల ప్రజల సమస్యలు పట్టనప్పుడు ఆ ఎమ్మెల్యే హోదా ఎందుకు రాజీనామా చేయి జగన్ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జగన్నన్న కాలనీ ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శనలో బీటెక్ రవి మాట్లాడుతూ "గత వైసీపీ ప్రభుత్వం పేరుకే జగన్నన్న కాలనీలు ఏర్పాటు చేసి, ప్రజలకు సరైన సౌకర్యాలు అందించకుండా వదిలేశారు. పేరుతో ప్రతి కుటుంబం నుండి 35,000 రూపాయలు వసూలు చేసి, ప్రజలను దోచుకున్నారు. ఇళ్లు కట్టిస్తామని చెప్పి, చివరికి ప్రజలను మోసం చేశారు" వైసీపీ ప్రభుత్వం పోయిన తర్వాత ఇక్కడ ఉన్న మెటీరియల్ అంత ఎత్తుకొని పోయారు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కి చెందిన కంపెనీకి జగనన్న ఇళ్ళులు కట్టమని అప్పాజెప్పారు వారు 25% కూడా కట్టలేదు కట్టక పోగ పులివెందుల ప్రజలతో 35 వేలు రూపాయిలు ముక్కు పిండి వసూలు చేశారు అని తీవ్రంగా విమర్శించారు.

### బీటెక్ రవి హామీ ఇస్తూ



"ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉంది. వైసీపీ పూర్తి చేయని ఈ ఇళ్లను మేమే కట్టిస్తాం. బాధితులందరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే మా ధ్యేయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

## వ్యతిరేక నిరసన కార్యక్రమాలకు తరలిరండి

### పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి



పులివెందులకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జగనన్న ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణాల గురించి కూటమి ప్రభుత్వ అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టే చర్యల్లో భాగంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలిరావాలని పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చిందని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన పత్రికాముకంగా తెలియజేస్తూ జగనన్న ప్రభుత్వం 2019 24 మధ్యలో రాష్ట్రానికి 17 కొత్త మెడికల్ కాలేజీ మంజూరు చేసి వాటిలో 5 కాలేజీల్లో ఇప్పటికే విద్యాబోధన ప్రారంభమైనదని అలాగే 2024%-%25 విద్యా సంవత్సరానికి సంబంధించి మరో రెండు మెడికల్ కాలేజీల్లో 50 సీట్లతో బోధనకు ఎన్ ఎం సి అనుమతి ఇచ్చిన విషయాలు రాష్ట్ర ప్రజలకు తెలుసునని, కానీ ఈ విజయాలను విస్మరించి, కూటమి ప్రభుత్వం అసత్య ఆరోపణలు, అపద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అని వీటికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా "ఛలో మెడికల్ కాలేజ్" పేరుతో నిరసన చేపడుతుండగా వాటిలో భాగంగానే శుక్రవారం ఉదయం 10:30 గంటలకు డాక్టర్ వైయస్సార్ మెడికల్ కాలేజ్, పులివెందుల వద్ద జరగబోయే నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని హాల్ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



తొండూరు కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: స్వస్థ నారి సశక్తి పరివార్ లో భాగంగా డాక్టర్ ఆత్రిపుల్లా ఆధ్వర్యంలో గురువారం ఇనగలూరు గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గుజ్జుల గంగయ్య,మండల ప్రాదేశిక సభ్యులు దశరథ రామిరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో అన్ని రకాల రక్తపోటు,షుగర్,క్యాన్సర్,రక్త పరీక్షలు చేసి. మందులు అందచేశారు. అలాగే గర్భవతులకు పరీక్షలు చేశారు. అంగన్వాడీ సిబ్బంది పోషకాహార ప్రదర్శనశాల ద్వారా పోషకారం గురించి అవగాహన,వ్యాధుల నియంత్రణ,జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య,సూపర్వైజర్ శశికళ,గ్రామ కమ్యూనిటీ అధికారినిలు శిరీష,సోమేశ్వరీ,ఆశా వర్కర్లు కర్తలు,మధుర, నాగేశ్వరమ్మ కేశమ్మ,షాహనాజ్ ఆశా కార్యకర్తలు,రమాదేవి,వరలక్ష్మి,మునేశ్వరి,లక్ష్మిదేవి,అంగన్వాడికార్యకర్తలు వై నాగలక్ష్మి వై రామలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వతంగా రహదారి నిర్మించాలి

### అధికారులు ప్రమాదం జరిగిన తర్వాతే కదలిక



తొండూరు కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: తొండూరు మండలం ఇనగలూరు నుంచి గంగనపల్లె రహదారి తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతంగా రహదారి నిర్మించాలని వాహనచోదకులు కోరుతున్నారు వివరాల్లోకి వెళితే రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే కాకుండా ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించేలా చూడడం కూడా అధికారుల బాధ్యత. కానీ మండల పరిధిలోని ఇనగలూరు నుంచి గంగనపల్లె రహదారి పరిస్థితి మళ్లీ దారుణంగా మారింది. ఈ రహదారి గుంతలు పడటంతో ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. అయితే వర్షం వస్తే మాత్రం నీరు ఎక్కడికి వెల్లద్ను రోడ్డు ఇరువైపుల మట్టి ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరంతా రోడ్డుపైనే నిలిచి ఉంటుంద్ని దీంతో వాహనచోదకులకు తిప్పలు తప్పడం లేద్ను శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు.. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అధికారులు ప్రమాదం జరిగిన తర్వాతే కదలిక చూపిస్తారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతంగా రహదారి నిర్మించాలని వాహనచోదకులు వేడుకుంటున్నారు

## విద్యార్థుల చేత స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ






పులివెందులకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: స్వచ్ఛోత్సవం 2025 లో భాగంగా విద్యార్థుల చేత స్వచ్ఛత సేవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల పట్టణం లోని నివేదిత విద్యాశాల నందు మునిసిపల్ కమిషనర్ డి.రాముడు ఆధ్వర్యంలో గురువారం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛోత్సవం 2025 లో భాగంగా విద్యార్థుల చేత స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. పాఠశాల విద్యార్థుల కు పరిసరాల పరిశుభ్రత, ప్రకృతి వనరుల సద్వినియోగం, నిషేధిత ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు

### సమిష్టి కృషితో దసరా వేడుకలను విజయవంతం చేద్దాం

### పులివెందుల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు శ్రేష్టి





పులివెందులకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నవరాత్రి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు శ్రేష్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు 11 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని, రంగురంగుల విద్యుత్ దీపాలతో, అమ్మవారి అలంకరణ ఉంటుందని తెలియజేస్తూ ఈనెల 22న ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి బాలా త్రిపుర సుందరి దేవి, 23న మీనాక్షి దేవి, 24న అర్ధనారీశ్వర, 25న గాయత్రీ దేవి, 26 ఉదయం వనవిహారినీ దేవి అదేవిధంగా సాయంకాలం శాకంబరీ దేవి, 27న అన్నపూర్ణాదేవి, 28న వారాహి దేవి, 29న సరస్వతీదేవి, 30వ తేదీ మహిషాసుర మర్దిని, ఒకటవ తేదీ గజలక్ష్మి దేవి, మరియు చివరిదైన 11వ రోజు విజయలక్ష్మి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చునని అదేవిధంగా మూడవ తేదీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలో పాన్పు సేవ మరియు అన్నదాన కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలను ముగించడం జరుగుతుందని పై ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు అర్చకులు ఓలమయ్య శర్మ వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడునని కావున ఆర్యవైశ్య సంఘం, ఆవోప, వాసవి మహిళా సంఘం, వాసవి యువజన సంఘం మరియు వాసవి సేవా సభ్యుల సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కావున పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను తిలకించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం



పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారీగా వలసలు.



పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో నగరిగుట్టకు చెందిన శంకరప్ప, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష నల్లాగారి భాస్కర్ రెడ్డి, మద్దరు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో శివకుమార్, సాయి కుమార్, సంతోష్ తో సహా పలు కుటుంబాలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీటెక్ రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ "జగన్ పాలనలో పులివెందుల వెనకబడి పోయింది. ప్రజలకు అభివృద్ధి, ఉపాధి, గౌరవం ఏమీ రాలేదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం %-% అభివృద్ధి కలసి ముందుకు వెళ్తున్నాయి. ప్రతి ఇంటికి వెలుగులు నింపేది, ప్రతి యువకుడికి భవిష్యత్తు కల్పించేది కూటమి ప్రభుత్వమే" అన్నారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ "జగన్ ఇచ్చిన వాగ్దానాలు అన్నీ మోసమే. అభివృద్ధి అనే మాటే లేకుండా పులివెందుల ప్రజలు కష్టాల్లో పడ్డారు. అందుకే మేము తెలుగుదేశం పార్టీలో చేరాం. ఇప్పుడు బీటెక్ రవి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పులివెందులని ముందుకు తీసుకెళ్తుంది" అని చెప్పారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన "పగడాల



ఆత్మకూరు/ కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సముద్రాల సురేష్ తల్లి సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా విషయాన్ని తెలుసుకున్న పరకాల బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు గురువారం సందర్శించి సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ఆచార్య కిసాన్ మోర్చా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి మాజీ జెడ్పిటిసి టిన్ గిలికారీ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి బయ్య రామ,రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ



ఆత్మకూర్/ కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఓగ్లాపూర్ మండల బీఆర్ఎస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు కీసరి రమేష్ తండ్రి కీసరి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆయన మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గండు రాము, మాజీ వైస్ ఎంపిపి జాకీర్ అలీ,బీఅర్ఎస్ నాయకులు కెతిపెల్లి శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నల్ల సునిల్, కిన్నెర రమేష్ (కిన్నెర ఆర్ట్స్) కిన్నెర రామస్వామి,కెతిపెల్లి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి 12 వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం




కడపఎకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: మాజీ మంత్రి పెద్దలు కీ"శే" రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా గురువారం కడప నగరంలోని జిల్లా పరిషత్ కాంపౌండ్ లో గల శ్రీ ప్రేమాలయ నిరాశల వసతి గృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాశలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి 9వ డివిజన్ ఇంచార్జ్ రాష్ట్ర బిజెపి నాయకులు బత్తల పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తల పవన్ కుమార్, మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత మహా నాయకుడు మాజీ మంత్రి రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి కడప జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు అని, ఆయన దశాబ్దాల రాజకీయ జీవితం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి పెద్దాయన రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు తండ్రి బాటలోనే తనయుడు కడప జిల్లా టిడిపి రథసారథి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, వారి సతీమణి కడప శాసన సభ్యురాలు , రాష్ట్ర ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి రాజకీయ వారసులుగా ఆయన ఆశయాలకు అనుగుణంగా వారి బాటలోనే కడప నియోజకవర్గ ప్రజలకు జిల్లా ప్రజానీకానికి నిత్యం నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం వి కృష్ణారెడ్డి తొమ్మిదో డివిజన్ మాజీ వార్డు నెంబర్ భాస్కర్ రెడ్డి , గంగాధర్ ,ప్రసాద్ నాయుడు శివ శంకర్ , పట్టణ నిరాశల వసతి గృహ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెల 22 నుండి ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల కోరుతూ నిరవధిక డిగ్రీ విద్యాసంస్థలు బంద్.

## అసెంబ్లీ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ పై చర్చ జరపాలి

## వై వి యు డిగ్రీ కాలేజీ ప్రవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిర్ణయం.




కడప కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఫీజురీంబర్స్మెంట్ విడుదల కోరుతూ నిరవధిక బంద్ నిర్ణయం యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ పద్మ గారికి బంద్ కు సంబంధించిన నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి జి వెంకట శ్రీను మాట్లాడుతూ గత కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్లు పెండింగ్లో ఉన్న డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ పై విడుదల కోరుతూ అనేకమార్లు వినతి పత్రాలు అధికారుల దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఈ ప్రయత్నం లో ప్రభుత్వం నుండి ఎలాంటి ఫీజు విడుదల విషయంపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీలు కూడా ప్రభుత్వంకు విన్నవించాలని మనవి చేశాము కానీ ఇలాంటి ఫలితం లేదని వారు వాపోయారు. ఇప్పటికే 7 ఇన్స్టాల్మెంట్స్ పెండింగ్లో ఉందని, కళాశాల నిర్వహణ చాలా కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను ఇబ్బందులు పెట్టుకోకుండా ఫీజులు వసూలు చేయకుండా ఉండాలని ప్రభుత్వం నుండి హుకుం జారీ చేశారని, ఇలాంటి పరిస్థితుల్లో మేము విద్యార్థులను ఇబ్బంది పెట్టలేక మేము ఇబ్బంది పడలేక పూర్తిస్థాయిలో డిగ్రీ విద్యాసంస్థలను నిరవధిక బంద్ పిలుపు ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వము ఇప్పటికైనా ఆలోచించి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలలో ఫీజు రిబర్స్మెంట్ విడుదల నిర్ణయాన్ని తెలపవలెనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి సాహిత్య డిగ్రీ కాలేజ్, రవి శేఖర్ రెడ్డి శ్రీ దుగ్గనపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

## కడప ఎంపీ అవినాష్ రెడ్డి



కడపకదిలించే వార్త/ సెప్టెంబర్ 18: రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణసర్కిల్లోని షాహి దర్బార్ రెస్టారెంట్ యజమాని ఆజమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత మత గురువు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి రాష్ట్ర పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ రాష్ట్రంలో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, కూటమి ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయడం లేదన్నారు. రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ సచివాలయ వ్యవస్థను పూర్తిగా నిర్వీరం చేశారని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా ఎరువులు అందడం లేదని, సకాలంలో ఎరువులు అందక రైతులు నష్టపోతున్నారన్నారు. గ్యాంబ్లింగ్, పేకాట, జూదాలను కూటమి నాయకులే నడిపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మరిచిందని విమర్శించారు. అంతేకాక మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు, ముస్లిం ప్రముఖులు, పలువురు వైసీపీ నేతలు, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మలబార్ గోల్డ్ డైమండ్స్ లో ఆర్టిస్ట్రీ - బ్రాండెడ్ జ్యువలరీ షో




కడప ,కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కడప షోరూంలో గురువారం ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువెలరీ విశిష్ట ఆభరణాల ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభించారు.కస్టమర్ల కుమార్తెలు, స్టోర్ హెడ్లు లేసన్ సత్యన్, జెబిన్ , మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ సాయి గోపాల్ ల సమక్షంలో పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది.ఈ సంధర్భంగా మేనేజ్మంట్ మాట్లాడుతూ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తారని తెలిపారు.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవన్నారు.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తున్నదని చెప్పారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం,పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి అందుబాటులో ఉన్నాయన్నారు. "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయన్నారు. "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చామన్నారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ కడప షోరూంలో ఈనెల 19 నుండి 22 వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. నిబద్ధతలో భాగంగా వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ ఉంటుందని చెప్పారు.ఈ సదవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు అనంతరం ఖాతాదారులచే కేక్ కటింగ్ చేసి పంపిణీ మగువలు సరికొత్త డిజైన్ల ఆభరణాలను ఉత్సాహంగా ప్రదర్శించి అందరిని ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు

# ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

అనంతపురం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రెస్మీట్ ఆర్డీటీ సంస్థ రాజకీయాలు, మతాలు, కులాలకు అతీతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తోంది.దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ సేవలు ఎనలేనివి. విద్య, వైద్యం, క్రీడ రంగాలతో పాటు పేదరికం రూపుమాపేందుకు ఆర్డీటీ కృషి చేస్తోంది. ప్రభుత్వానికి సమాంతరంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కేంద్ర ప్రభుత్వ తీరుతో ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చింది. ఆర్డీటీకి మతం బూచి చూపి దేశం నుంచి వెళ్లిపోయేలా చూస్తున్నారు. విదేశీ నిధులు రాకుండా అడ్డుకుని ఆర్డీటీ సేవలు అందించలేని పరిస్థితికి తెచ్చారు. ఆర్డీటీ మూతపడుతుందని ప్రజల్లో భయాందోళన ఉంది. ఎంతో మంది నిరుపేదలకు ఆర్డీటీ చేయూత ఇచ్చింది. మహిళా సాధికారతకు కృషి చేసింది. బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలో ఆర్డీటీ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ఏటా 8.50 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయి. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆర్డీటీ సంస్థ మార్గదర్శకంగా నిలిచింది. ఎంతో ఎఫెక్టివ్గా పని చేసింది. ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, రాజకీయా పార్టీలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆర్డీటీ సంస్థ సేవలు, ఆవశ్యకతపై ఈ ఏడాది ఏప్రిల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశా. జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరాం. సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించా. అయినా ఫలితం శూన్యం. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా గతంలో ఆర్డీటీతో చర్చించారు. అయినా ఫలితం లేకపోయింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోగా ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ కాకుంటే ఆర్డీటీ మూసివేసే పరిస్థితి వస్తుంది. ఆర్డీటీ విషయంలో ప్రజల్లో ఎంత ఆందోళన ఉందో ఇటీవల అనంతపురంలో జరిగిన నిరసనే నిదర్శనం. గత ఎన్నికల సమయంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఆర్డీటీ ప్రతినిధులను కలిసి ఆర్డీటీకి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకోలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. చంద్రబాబు మద్దతు లేకపోతే ఎన్డీయే అధికారంలో ఉండదని టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబుకు సొంత ప్రయోజనాలు తప్పితే ఆర్డీటీ విషయం పట్టడం లేదా? ఆర్డీటీపై లక్షలాది మంది ఆధారపడి ఉన్నారన్న విషయం ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు? ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలి ఆర్డీటీ పరిరక్షణ కోసం గతంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్రలు చేశాం. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూడాలి. అవసరమైతే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపండి కేంద్రం కూడా ఆర్డీటీ సేవలు గుర్తించాలని కోరుతున్నాం. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం. ప్రభుత్వాలు దిగిరాకపోతే అందరినీ కలుపుకుని ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతాం.

**ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గమైనది.**

విద్య, వైద్యం అనేది ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాలే నిర్వహించాలి.



వైసీపీ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశాం.

వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో 17 మెడికల్ కళాశాలలు తెచ్చాం. ఐదు కళాశాలలను పూర్తి చేసి 2023%-%2024 విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించాం. చంద్రబాబు తన వాళ్లకు దోచిపెట్టడానికే రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అమరావతి కోసం అప్పు తెచ్చి లక్ష కోట్లు పెడుతున్నారు. రైతుల నుంచి భూములు లాక్కుంటున్నారు. రాజధాని కూడా పీపీపీ మోడల్లో అభివృద్ధి చేస్తారా? మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం (ఈనెల 19వ తేదీ) నిరసన తెలియజేస్తాం. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం తాడిపత్రిలో దౌర్జన్యం చేసే జేసీ ప్రభాకర్ రెడ్డిని ఎందుకు అడ్డుకోరు? సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ని తాడిపత్రిలోకి అనుమతించాలి ప్రతి సారి అడ్డంకులు సృష్టించడం సరికాదు తాడిపత్రిలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ప్రభుత్వానికి సమాంతరంగా తాడిపత్రిలో మరో వ్యవస్థ పనిచేస్తోంది. కలెక్టర్లు, ఎస్పీలతో ఇటీవల సమీక్షలు చేసిన చంద్రబాబు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. మరి తాడిపత్రిలో ఏం జరుగుతోందో చంద్రబాబుకు తెలియదా? తాడిపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై న్యాయపరంగా ముందుకెళ్తాం.

# భాద్రపద మాసం ద్వాదశి సందర్భంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం



అనంతపురం అర్బన్, కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహిం చదలచారు. అందులో భాగంగా భాద్రపద మాసం కృష్ణ పక్షంద్వాదశి నాడు ఈ దినం శ్రీ రాధాక్రిష్ణల వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీ రాధ కృష్ణుల వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్సేన ఆరాధన రాధ కృష్ణుల వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

# నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి డ్రోన్లతో నిఘా

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా డ్రోన్లు ఎగురవేసిన ఆయా పోలీసులు







అనంతపురం, క్రైమ్,కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా డ్రోన్లతో నిఘా వేశామని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, పేర్కొన్నారు. ఈ డ్రోన్స్ ద్వారా లాఆర్డర్, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ లో భాగంగా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుటలో డ్రోన్లు కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. అంతేకాకుండా...అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%ా% వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. ఈరోజు జిల్లాలోని పలు పట్టణాలు, మండల కేంద్రాల్లోని శివారు ప్రాంతాలలో ఆయా పోలీసులు నిఘా వేశారు.

# రాయదుర్గం పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలలో సురక్ష వెహికల్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థుల్లో చైతన్యం





రాయదుర్గం, క్రైమ్, కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... రాయదుర్గం పట్టణంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలలో ఈరోజు సైబర్ నేరాలు- అనర్థాలపై పోలీసులు అవగాహన చేపట్టారు. "సురక్ష" డిస్ప్లే బొలేరో వాహనాన్ని ఆయా పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజలు/ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

# 'చలో పెనుకొండ మెడికల్ కాలేజ్'ను జయప్రదం చేయండి



అనంతపురం,కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన చేపట్టనున్న 'చలో మెడికల్ కాలేజి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే మహేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వ తీరుతో పేద విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని, తక్షణం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు సాకే కొత్తరాయుడు, రాజు, మురళి, అరుణ్, కృష్ణ, రవి, రమణ, గుజ్జల శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె సింధూర రెడ్డికి కి హృదయపూర్వక ప్రజాభినందనలతో

## సాకే గోవింద ప్రజా ఉద్యమ నేత అనంతపురం



అనంతపురం అర్బన్,కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొన్నేళ్లుగా పేదలకు అహర్నిశలు సేవలందిస్తున్న ఆర్.డి.టి. సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కావాలని ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించడం ఎంతో సంతోషకరమైన విషయం. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆమె, జిల్లాకు ఆర్.డి.టి. ఒక వరమని, ఆర్.డి.టి. విద్య, వైద్యం రంగాల్లో పేదలకు అనేక విధాలుగా తోడ్పడిందని, వేలాది పేదలకు ఉచిత గృహాలు నిర్మించి అందించిందని ప్రత్యేకంగా వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ చూపాలని కోరడం, అనంతపురం ప్రజల తరపున హర్షణీయమైన అడుగు అని అభినందిస్తున్నాము. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల తరపున పుట్టపర్తి శాసనసభ్యురాలు శ్రీమతి సింధూర రెడ్డి కి మనఃపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అన్నారు.

# డ్వామా జిల్లా ఫైనాన్స్ మేనేజర్ గా కే శ్రీదేవి




పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: జాతీయ ఉపాధి హామీ పథకం ఏలూరు జిల్లా ఫైనాన్స్ మేనేజర్ గా కంతేటి శ్రీదేవి గురువారం ఏలూరు జిల్లా కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. దెందులూరు ఎంపీడీవో గా పని చేస్తూ పదోన్నతి పై ఏలూరు జిల్లా ఫైనాన్స్ మేనేజర్ గా నియమితులయ్యారు. ఏలూరు జిల్లా ఫైనాన్స్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టి ఏలూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెట్రి సెల్విని మర్యాదపూర్వకంగా కలెక్టరేట్లో కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# రైతును ముంచిన వరుణుడు

## వంక పరివాహక ప్రాంతాలలో సాగుచేసిన వేరుశనగ, వరి మునక

## పశువులకు పశుగ్రాసం కొరకు ఉంచిన చెత్త తడిచి పశువులకు మేత లేకపోవడం





కమలాపురం కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: కమలాపురం మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మండలంలోని రైతులకు భారీ నష్టాన్ని కలిగించేలా ఉన్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొరలుతున్నాయి. వంక పరివాహక ప్రాంతాలలో సాగుచేసిన వేరుశనగ, వరి మునకకు గురయ్యాయి.పందిళ్లపల్లి,ఎర్రగుడిపాడు,గోపాలపురం, చదిపిరాళ్ళ గ్రామ పొలంలో సాగుచేసిన వరి వేరుశనగ పంటలకు అపార నష్టం కలిగేలా ఉంది. మీరాపురం గ్రామంలో పల్లా నాగరాజు రెండు ఎకరాల లో సాగుచేసిన వేరుశనగ పెరికి, పండించిన పంట చేతికివస్తుంది అనుకున్న టైంలో, వర్షానికి వేరుశనగ పంట మొత్తం కొట్టుకపోవడంతో తీవ్ర నష్టం జరిగింది,అలాగే ఎర్రగుడిపాడు గ్రామానికి చెందిన రైతు రామకృష్ణా రెడ్డి 3 ఎకరములలో సాగుచేసిన వేరుశనగ పూర్తి గా కొట్టుకొని పోవడంతో ఎకరానికి 30, 0000?పైగా ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కమలాపురం లో వరి నూర్పిల్లు పూర్తి చేసి పశువులకు పశుగ్రాసం కొరకు ఉంచిన చెత్త తడిచి పశువులకు మేత లేకుండా పోయింది అని కె.అప్పయపల్లెకు చెందిన రైతు దంపతులు తమ బాధ ను తెలిపారు. వర్షం వరద తగ్గితే తప్ప పూర్తి నష్టం అంచనా వేయడం కష్టమని, పంట చేతి కొంచెం టైం లో ఇలా జరగడం చాలా బాధగా ఉంది అంటూ రైతులు తమ అశక్తత వెలిబుచ్చారు. అలాగే గొల్లపల్లి వద్ద మైలవరం కాల్వకు గండిపడడంతో పలు భూములు కోతలకు గురయ్యాయి. అలాగే మండలంలోని పలు లో లెవెల్ రోడ్లు, బ్రిడ్జిలపై నీరు ప్రవహించడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే గొల్లపల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న పలు ఇందిరమ్మ గృహాలు, అంతకు మునుపు నిర్మించుకున్న గృహాలు కూడా నీటి ముంపునకు గురి అయ్యాయి .అలాగే మాచిరెడ్డి పల్లె గ్రామములో పలు చెట్లు నేల కూలాయి.అలాగే కమలాపురం,ఖాజీపేట మండలాల మధ్య లో లెవెల్ వంతెన పై నీరు ప్రవహించడంతో ముందస్తు జాగ్రత్త గా పోలీసులను కాపలా ఉంచారు

# అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



కమలాపురం కదిలించే వార్త/ సెప్టెంబర్ 18: కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో 1200 ఓట్లకు పైగా ఉన్న పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ చేయడంతో 28 పోలింగ్ కేంద్రాలు పెరగనున్నాయని ఈఆర్ ఓ నీలమయ్య తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపురం నియోజకవర్గంలోని ఏ యే మండలాల్లో ఎన్ని పోలింగ్ కేంద్రాలు పెరగనున్నాయో? పెరిగిన కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారో కమలాపురం తహసీల్దార్ శివరామిరెడ్డి చదివి వినిపించారు. కమలాపురం మండలంలో 3, చెన్నూరులో 2, వల్లూరులో 2, వీఎన్ పల్లె, పెండ్లిమర్రిలో 4 చొప్పున, సీకే దిన్నెలో 13 పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓట్లకు పైగా ఉన్నాయని. వీటిని రేషనలైజేషన్ చేయడంతో నియోజకవర్గంలో 28 పోలింగ్ కేంద్రాలు పెరగనున్నాయని ఆయన వివరించారు. అయితే ఇందులో 17 పోలింగ్ కేంద్రాలను అవే ఆవరణంలో 11 కేంద్రాలను మాత్రం వేరే చోట ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లకు అనుకూలంగా కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 2 కి.మీ. లోపే అందుబాటులో ఉండే విధంగా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. దీంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కోసం రాజకీయ 'నాయకుల సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరడంతో అన్ని మండలాల అనుకూలంగా కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 2 కి.మీ. లోపే అందుబాటులో ఉండే విధంగా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. దీంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కోసం రాజకీయ నాయకుల సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరడంతో అన్ని మండలాల నాయకులు ఓటర్లకు అనుకూలంగా ఉండే విధంగా సూచనలు చేశారు. వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అనంతరం ఈసీ దృష్టికి తీసుకెళ్లి ఓటరు జాబితా సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసీల్దార్లు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పీఏ నరసింహారెడ్డి, రాజకీయ పార్టీల నాయకులు -ఉత్తమారెడ్డి, రఘునాథరెడ్డి, ప్రభాకర్రెడ్డి. శ్రీనివాసులరెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజేష్, బాలచంద్ర, నరసింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీ రూ.12తో ఉల్లి కొనుగోలు చేయాలి

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.



కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** సీఎం చంద్రబాబు ప్రకటించిన విధంగా ఉల్లి కేజీ రూ. 12 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేయాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి కోరారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడారు. 'కమలాపురంలో ఏర్పాటు చేసిన ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. కానీ కొనుగోలులో జాప్యం జరుగుతోందని, దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సత్వరమే పంట కొనుగోలుకు ఆదేశాలివ్వాలి' అని సభ దృష్టికి తీసుకొచ్చారు.

# నూతన శ్రీరాముల దేవాలయం మహోత్సవం



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** ఎర్రగుంట్ల మండలం కదిరి వారి పల్లె గ్రామంలో శ్రీ సీతారాముల నూతన దేవాలయం 41 రోజు పూర్తి అయిన సందర్భంగా సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ మూర్తుల ఊరేగింపు , కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# సి జి హెచ్ ఎస్ ను తిరుపతిలో ఏర్పాటు చేయాలి

## ఎంపీ అవినాష్ రెడ్డికి వినతినందించిన బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ అసోసియేషన్



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** సి జి హెచ్ ఎస్ సెంటర్ ను 6తిరుపతిలో ఏర్పాటు చేయాలని అల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ కడప వారు ఎంపీ అవినాష్ రెడ్డి ని కలసి వినతిపత్రం అందించారు. గురువారం కడప పట్టణంలోని ఎంపీ కార్యాలయం నందు బిఎస్ఎన్ఎల్ కమిషనర్ అసోసియేషన్ సభ్యులు కలసి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం లబ్ధిదారులకు అవుట్ పేషంట్ కేర్ విభాగంలో పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు అందించే సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ తిరుపతి నందు ఓపెన్ చెయ్యాలని వినతి పత్రాన్ని అందించగా, పెన్షనర్ల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన ఎంపీ అవినాష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ యంత్రాంగంతో చర్చలు జరిపి తిరుపతిలో సిజిహెచ్ఎస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్యా సుధాకర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు వర్క్ ప్రెసిడెంట్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆకుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెనుకొండలో మెడికల్ కాలేజ్ వద్ద నిరసన

## -వైయస్సార్ సిపి యువజన, విద్యార్థి విభాగం నేతలు




కూడేరు , **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** పెనుగొండలోని మెడికల్ కాలేజీ వద్ద శుక్రవారం నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైయస్సార్ సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ,విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డిలు కోరారు. గురువారం ఉరవకొండలో ఆ పార్టీ కార్యాలయంలో చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం పోస్టర్లను విద్యార్థి విభాగం నేతలు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మొన్నటి రోజున పెనుకొండలోని వైద్య కళాశాల వద్దకు వెళ్లి నిర్మించిన భవనం కాకుండా పిచ్చి మొక్కలను చూయించి ఇక్కడ ఏ నిర్మాణం లేదని ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం యువజన విభాగం ఆధ్వర్యంలో మేమంతా అక్కడికి వస్తామని మీరు మీ ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను తీసుకొని వస్తే అక్కడ ఏ ఏ నిర్మాణాలు జరిగాయున్నది మీ కళ్ళకే చూపిస్తామని వారు సవాల్ విసిరారు .కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని ఈ నిర్ణయం వల్ల పేద ప్రజలకు వైద్య విద్య దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ.8500 కోట్లతో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణాన్ని మొదలుపెట్టి అందులో ఐదు మెడికల్ కాలేజీలో పూర్తి అయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. ఐదు కళాశాలలో దాదాపుగా 750 %ఎఎం% సీట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేదంటే విద్యా సంఘాలను,కుల సంఘాలను యువతను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు పురుషోత్తం విద్యార్థి నాయకులు కాసిఫ్, వినోద్, మహేష్ ,వెలిగొండ దేవా, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విజయవంతంగా నూతన బార్ల మద్యం పాలసీ

## 2025-2028 లాటరీ ప్రక్రియ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ు-






పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన బార్ల మద్యం పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ విధానం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో... కలెక్టర్ సమక్షంలో నూతన బార్ల పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం రీ నోటిఫై చేయబడిన 05 మద్యం బార్లలో మూడు బార్లకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ద్వారా 03 బార్లను దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి. నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల ఎప్పుడు

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ వైస్ ఛాన్సర్ నియమించాలి

కోర్స్ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్ రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

రాష్ట్ర బడ్జెట్లో అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమ విడుదల ఉందా??

యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లరాజు



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధన పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లరాజు మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తాను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుంది పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం వచ్చిన రెండు నెలల లోపే విద్యార్థులకు ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న కూడా నేటికీ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు జమ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో మీరు ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఉందా అని పేర్కొన్నారు.. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు వారికి ఉద్యోగాలు వచ్చిన పై చదువులకు వెళ్లాలన్న వారికి రావాల్సిన సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యులు ఇవ్వకపోవడంతో వారు ఉద్యోగాలకు వెళ్లలేక పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించలేదని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల పూర్తయి మూడు నెలలు కవస్తున్న నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యా రంగంలో నెలకొన్నటువంటి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు మైనుద్దీన్ రమణయ్య యూనివర్సిటీ నాయకులు సాయి మహేష్ శీను నాయక్ జగదీష్ మహేష్ బాబు ఆనంద్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు తెచ్చిన ఘనత వైఎస్ జగన్ దే

## ప్రవేటీకరణే చంద్రబాబు విధానం

### మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** దేశ చరిత్రలోనే ఒక్కసారిగా 17 మెడికల్ కళాశాలలు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోందన్నారు గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలతోపాటు 143 పైగా హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 15 నెలల పాలనలో 3,4 హామీలను మాత్రం అరకొరగా అమలు చేసిందన్నారు.అయినప్పటికీ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ అనంతపురంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం అభిరుద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తోపాటు ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ పాలనలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను ఒకేసారి ప్రారంభించి తొలి విడతలో 5 కళాశాలలను దాదాపు పూర్తి చేస్తారన్నారు.కేంద్ర మెడికల్ బోర్డ్ సైతం ఆయా కళాశాలలను పరిశీలించి పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాలకు 50 చొప్పున మెడికల్ సీట్లు కూడా కేటాయించిదన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంచిపేరు వస్తుందన్న అక్కసుతో పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సీట్లు వద్దని పీపీపీ విధానంలో ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో 12 మెడికల్ కళాశాలలు ఉంటే ఒకేసారి 17 మెడికల్ కళాశాలలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువస్తే 40 ఏళ్ల అనుభవం,4.0 అని చేర్పుకునే చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాక పోగా పీపీపీ విధానం తీసుకువస్తు చంద్రబాబు నాయుడు అంటే ప్రవేటీకరణ అనే నానుడి నిజం చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్య రంగం అభిరుద్ధి వైసీపీ హయాంలోనే సాధ్యమని అనంతపురం నగరంలో రూ.20 కోట్లతో కృటికల్ కేర్ విభాగం నిర్మాణంతో తోపాటు అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో రూ.300 కోట్లతో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం,సుపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభిరుద్ధి,6 అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం,సిడి ఆసుపత్రి నిర్మాణం ఇందుకు నిదర్శనమన్నారు..కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పెనుకొండ మెడికల్ కళాశాల పరిశీలన కోసం వైసీపీ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని వాస్తవాలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా,శ్రీనివాసులు,ఇషాక్,వైసీపీ నాయకులు కుళ్ళాయి స్వామి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రైమరీ సెక్టార్లో వ్యవసాయ అనుబంధ శాఖల స్థూల ఆదాయం 15శాతం ఆపైన వచ్చేలా ప్రణాళికలు రచించాలి

వ్యవసాయంలో కరువును తట్టుకునే పంటలను పరిచయం చేయాలి

వివిధ ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకుకృషి చేయాలి

గ్రాస్ వాల్యూ అడిషన్ (జీవియే)పెంచేలా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** జిల్లాలో ప్రైమరీ సెక్టార్ రంగంలో వ్యవసాయ అనుబంధ శాఖల స్థూల ఆదాయం 15శాతం ఆపైన వచ్చేలా ప్రణాళికలు రచించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో.. ప్రైమరీ సెక్టార్ లో భాగంగా వ్యవసాయం ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, సూక్ష్మ నీటిపారుదల, పశుసంవర్ధకం ఫిషరీస్, మార్కెటింగ్, సహకార రంగం, ఎల్డిఎం తదితర శాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రధానంగా ఆయా శాఖల ద్వారా జిల్లాలో స్థూల ఆదాయాన్ని 15శాతం ఆ పైన వచ్చేలా ప్రణాళికలు రచించి అమలు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా వివిధ పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ నీటిపారుదల ద్వారా లక్ష్యాలను అధిగమించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలలో ఉత్పత్తుల నాణ్యతను పెంచే ప్రణాళికలతో స్థూల ఆదాయం పెంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా "చియా" వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రయత్నించి కరువును తట్టుకునే పంటలు పరిచయం చేయాలన్నారు. జిల్లాలో విస్తృతంగా నీటి కుంటలు నిర్మించాలని సూచించారు. జిల్లాలో ప్రధాన పంట అయిన టమాటా ధరలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ధరల స్థిరీకరణ మార్గాలు, అందుకు సంబంధించిన ప్రణాళికలతో కార్యాచరణ అమలు చేయాలన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు టమోటా పంట ధరలు పెరగడం తగ్గడం ప్రక్రియలో తేడాలు గమనిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న వార్షిక ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రాస్ వాల్యూ అడిషన్ పెంచే మార్గాలపైన దృష్టి సారించేలా తగు సూచనలు జారీ చేశారు. ప్రకృతి వ్యవసాయం, సెరికల్చర్, కేసిసి కార్డులు ఇవ్వడం వంటి ప్రణాళిక బద్ధమైన చర్యలు ఏది చేసినా స్థూల ఆదాయం పెరిగేలా దృష్టిలో ఉంచుకొని తగు కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, సిరికల్చర్ జెడి శోభారాణి, ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గీత, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్డీఎం రమణకుమార్, కో-ఆపరేటివ్ అధికారి కృష్ణ నాయక్, నాచురల్ ఫార్మింగ్ అధికారి లక్ష్మానాయక్, ఆయా శాఖల డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్లతో జూదగాళ్లపై అన్నమయ్య పోలీసుల ఆపరేషన్??





అన్నమయ్య జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** అన్నమయ్య జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాల సహాయంతో జూదం, బహిరంగ మద్యపానం లాంటి చట్టవ్యతిరేక పనులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మదనపల్లి డీఎస్పీ యస్. మహేంద్ర పర్యవేక్షణలో నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బోయకొండ అటవీ ప్రాంతంలో కొండల్లో పేకాట ఆడుతున్న వారిని డ్రోన్తో పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టేది లేదని ఎస్పీ స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇలాంటి పనులు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థినులకు చట్టపరమైన అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు..



అన్నమయ్య జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, ఆదేశాల మేరకు, జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో శక్తి టీం బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థినులకు శక్తి యాప్, డయల్ 100, 112, 1091, 1098, 181, 1930 వంటి అత్యవసర సేవల గురించి వివరించారు. గుడ్ టచ్ %ఒ% బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు వివరించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ ప్రభావం, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం మరియు మహిళల రక్షణకు ఉన్న ఇతర చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికలు, యువతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో జాగ్రత్త, ఆత్మవిశ్వాసం, చట్టపరమైన అవగాహన పెరుగుతోందని అధికారులు తెలిపారు.



# అనంతపురము జిల్లా ప్రజా పరిషత్
# చైర్ పర్సన్ పర్యటన/కార్యక్రమ వివరాలు



అనంతపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలోని సబ్ డివిజన్-1 నందు ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తున్న జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది ప్రసాద్ ఈరోజు ఉదయం గుండెపోటు తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , పసాద్ నివాసం నందు వారి పార్థివ దేహానికి పూల మాలతో నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు.

## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగాగో విందపురం గ్రామం ఎంపిక-ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి



జగ్గంపేట, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గిరిజన కాలనీని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్వామా పిడి అడపా వెంకటలక్ష్మి గురువారం సాయంత్రం అధికారులు,సిబ్బందితో పరిశీలించారు.ఈ సందర్భంగా పిడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రామాలను ఎంపిక చేసి మ్యాజిక్ డ్రైనేజీని నిర్మించేందుకు చర్యలు చేపట్టమన్నారు.ఇందులో ముఖ్యంగా గోవిందపురం గిరిజన కాలనీలో గ్రామంలో ఐదు కిలోమీటర్ల రూ 38 లక్షలతో కాలనీ అంతా మ్యాజిక్ డ్రైన్ లు నిర్మించినట్లు తెలిపారు.మూడు వేల కిలోమీటర్ల పరిధిలో మ్యాజిక్ డ్రైన్ నిర్మించడం జరుగుతుందన్నారు.సాధారణ డ్రైనేజీ నిర్మాణానికి వంద మీటర్లకు పొడవుకు 5 లక్షల వరకు ఖర్చు అవుతుంటే మ్యాజిక్ డ్రైనేజీ నిర్మాణానికి రూ లక్ష కంటే తక్కువ ఖర్చు అవుతుందన్నారుదీనివల్ల ఈ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో గ్రామాలలో దోమల బెడద పూర్తిస్థాయిలో తగ్గుతుందన్నారు.. ముఖ్యంగా మన గృహాలలో వాడి నీటితోపాటు, వర్షం నీరు ఈ మ్యాజిక్ ట్రైన్ ద్వారా మరల భూమిలోకి ఇంకింపజేసి నీటిని ఉత్పత్తి చేసేందుకు దోహదపడుతుందన్నారు.. ఇటీవల ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పెద్దాపురం పట్టణంలో ఈ మ్యాజిక్ ట్రైన్ నిర్మాణాన్ని,దాని యొక్క ఆవశ్యకతను సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలో ప్రతి గ్రామంలోనూ ఈ విధానంలోనే డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందన్నారు.అనంతరం కాకినాడ రోడ్ లోని జగ్గంపేట శివారు కోనేటి వద్ద చేపట్టిన పార్కు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయునికి ఘన సత్కారం



జగ్గంపేట, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** కాకినాడ జిల్లా మండలంలోని కాండ్రేగుల ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు పివివి సత్యనారాయణను పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేసి సుమారు ఎనిమిది లక్షలు సొంత నిధులు ఖర్చు చేసి అన్ని వసతులు సమకూర్చడంతో పాటు పాఠశాల అభివృద్ధికి పీవీ మాస్టారు చేసిన కృషిని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ చేసి బాలికల విద్యకు కృషి చేశారన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పీవీవి మాస్టారును సాలువాలు, పూలమాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఉపాధ్యాయునిగా పనిచేసిన సమయంలో పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని తల్లిదండ్రులు కొనియాడారు. 15 ఏళ్ల పాటు మా గ్రామంలో ఉపాధ్యాయునిగా సేవలందించిన పీవీ మాస్టారు చిరస్థాయిగా గుర్తుండిపోతారని తల్లిదండ్రులు ఆయనపై ఉన్న అభిమానాన్ని వేదికపై ప్రశంసించారు. ఈ సందర్భంగా పీవీ మాస్టర్ మాట్లాడుతూ తాను మొదటిసారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన కాండ్రేగుల గ్రామానికి రుణపడి ఉంటానన్నారు.ఇంతటి అభిమానాన్ని తనపై చూపించిన విద్యార్థుల తల్లిదండ్రులకు చిరకాలం రుణపడి ఉంటానన్నారు.

## యల్లమిల్లిలోస్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



గండేపల్లి **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో సూరంపాలెం పిహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లిసీఎం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూమహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జెడ్ రాగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రోజులపాటు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈరోజు యల్లమిల్లి గ్రామంలోమహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరిగిందని చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించుకోవాలని, పేద ప్రజల కోసం ప్రభుత్వం సూరంపాలెం పీహెచ్‌సీ సెంటర్‌లలో సేవలు అందుబాటులో ఉంచిందని చెప్పారు.రక్తహీనత, గుండెజబ్బులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స, రిఫరల్ సేవలు అందిస్తామని తెలిపారు. గర్భిణులకు పోషకాహారం ప్రాముఖ్యతపై కౌన్సిలింగ్, బాలికలకు హీమోగ్లోబిన్ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తామని చెప్పారు.తల్లి ఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. మహిళా శక్తి బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. వైద్య సిబ్బందికి యల్లమిల్లిసీఎం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హరిత, సింధు, వై శ్రీనివాసరావు, టి శ్రీదేవి, ప్రకాష్, రవి, దినేష్, కిషోర్ రోజా, రమేష్, ఉష వైద్య సేవ అందించగా సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి, పాల్గొన్నారు.

## మరింత సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందించాలి



అనంతపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ శిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు మరియు ఇతర పంచాయితీ రాజ్ అధికారులకు స్థానిక డి.పి.ఆర్.సి భవనం నందు ఏర్పాటు చేసిన పంచాయితీ పురోగతి సూచిక 2.0 శిక్షణా కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. మొదటగా జిల్లా ప్రజా పరిషత్ ఇంజనీరింగ్ ఉప విభాగం -1 నందు ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తూ మరణించిన ప్రసాద్ కి నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థ క్షేత్ర స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమైన శాఖ అని, అలాంటి శాఖ పనితీరు అంచనా వేయడానికి, ప్రజలకు చేకూరిన లబ్దిని, అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రతి ఒక్కరూ పనితీరును అంచనా వేసుకుని, ఏ స్థాయిలో పురోగతి ఉంది, ఎక్కడ ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంది అని తెలుసుకోడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్క అధికారి, ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సంభందిత సిబ్బందితో పంచాయితీ పురోగతిపై సమగ్ర అంచనా చేయించి, మరింత సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య యం.పి.డి.ఓ లు, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హక్కుల సాధన సమస్యల పరిష్కారానికి సమైక్యంగా పోరాడాలి

**మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్**

**ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి**

**ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి**





అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సమైక్యంగా ఉండి పోరాడాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. ఆశా వర్కర్స్ యూని యన్ (సిఐటియు అనుబంధం) అనంతపురం జిల్లా కమిటి మహాసభలు గురువారం గణేనాయక్ భవన్‌లో నిర్వహించారు. ఆశా వర్కర్ వరలక్ష్మి ఆ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. మహాసభ సందర్భంగా ఇటీవల మృతి కార్మికులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులు అర్పించారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అక్షరాలు మాలతి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ముఖ్య అతిథిగా హాజరై సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అనుసరిస్తూ కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని తెలిపారు. హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలే మార్గమన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని చొప్పించి చీలిక తెస్తోందన్నారు. ప్రజలకు ప్రభుత్వాలతో సమాంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాలో సేవలు అందిస్తున్న ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యూవల్ చేయకుండా నిలుపుదల చేసిందన్నారు. కార్పొరేట్ విధానాలు అనుసరిస్తున్న కార్మికు ల హక్కులు హరించేలా చట్టాలు సవరించిందన్నారు. మతతత్వ విధానాలు చొప్పించి అధికారమే పరమాధిగా పని చేస్తోందన్నారు. అలాంటి బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా మద్దతునిస్తూ ప్రజలపై భారాలు మోపడానికి కారణం అవుతోందన్నారు. రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెలు స్థలాలపై దాడులు చేసి ఖాళీ చేయిస్తోందని, అదే కార్పొరేట్ సంస్థలకు మాత్రం ఒక రూపాయికి ఎకరా చొప్పున వందలాది ఎకరాలు అప్పగించిందని విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. పై పై మాటలు చెబుతూ మభ్యపెడుతోందన్నారు. ఉచిత విద్యా, వైద్యం ప్రజలకు దూరం చేస్తూ ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తోందని మెడికల్ కళాశాలలను పిపిపి విధానం అప్పగించడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ క్రమంలో హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూని యన్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కరలకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. వేతనంతో కూడిన మెటర్నటి సెలువులు అమలు చేయాలన్నారు. ఆశాలకు వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలన్నారు. మెడికల్ లీవులు, క్యాజువల్ సెలవులు వర్తింపజేయాలన్నారు. మట్టి ఖర్చులకc రూ.20 వేలు ఇవ్వాలన్నారు. జనాభాకc అనుగుణంగా ఆశా కార్మికుల నియామాకాలు చేపట్టాలన్నారు. ఆశాలకు అదనపు విధులు అప్పగించరాదన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ ఆశా కార్మికcల పక్షాన పోరాటాలు చేశామన్నారు. జిల్లాలో ఆశా కార్మికcలు రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిని ఆదుకునేలా సంఘం కృషి చేసిందన్నారు. ఆశా కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యమంతంగా ముందుకు సాగుదామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకcమార్, జిల్లా కోశాధికారి గోపాల్ మాట్లాడుతూ ఆశా కార్మికcల హక్కుల సాధన కోసం సిఐటియు మద్దతుగా పోరాటాలు చేస్తుందన్నారు. అందుతున్న హక్కులు సిఐటియు పోరాటాల ద్వారా సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజినేయులు, ముర్తుజా, ఆశా కార్మికుల యూనియన్ నాయకులు కుళ్లాయమ్మ, రాధమ్మ, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటి ఎన్నిక ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూని యన్ అనంతపురం జిల్లా నూతన కమిటి 30 మందితో 12 మంది ఆఫీస్ బేరర్స్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మాలతి, ఎం.నాగమణి, కోశాధికారి భారతి, ఉపాధ్యక్షులుగా సుజాత, ప్రమీల, వరలక్ష్మి, భాగ్యమ్మ, పద్మావతి, జిల్లా సహాయ కార్యదర్శులుగా కళావతి, వెంకటలక్ష్మి, దస్తగిరమ్మ, సరస్వతిలు ఎన్నికయ్యారు.

# వివిధ శాఖల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఓ .ఆనంద్





అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకొని సత్ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా తొలుత పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన భారీ పరిశ్రమలు కొరకు స్థల సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసే క్రమంలో అనుబంధ శాఖల అధికారులు సమన్వయం సహకారాలతో కృషి చేయాలన్నారు. ఎమ్మెస్ ఎం ఈ సర్వేలో భాగంగా అన్ని యూనిట్ల కు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేయించాలని మరియు నూతన క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నెడ్ క్యాప్ ద్వారా ప్రతిపాదహిత పరిశ్రమల గురించి చర్చించారు. అలాగే సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు వివరాలు, పరిశ్రమల్లో కాలుష్య నివారణ మరియు అగ్ని ప్రమాదాల నివారణ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపీఐఐసీ అధికారులతో సమీక్షిస్తూ ప్రభుత్వ భూములను గుర్తించి ఎం ఎస్ ఎం ఈ ల స్థాపన కోసం భూసేకరణ పనులు పూర్తి చేయాలని ఇప్పటికే శంకుస్థాపన జరిగిన పార్కులలో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల కల్పన పనులను త్వరత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులతో సమీక్షిస్తూ నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం అమలుగురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఇంతవరకు మంజూరైన నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా ప్రధాన కేంద్రంలో కాలుష్య నియంత్రణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గనులు భూగర్భ జల శాఖ మరియు జిల్లా ఖనిజ నిధుల వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఇసుక లభ్యతపై సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త గనుల మంజూరు విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొత్త ఇసుక రీచ్ ల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన క్లియరెన్సును వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ ద్వారా త్వరితగతిన ఎన్ఓసీలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపకం మరియు విపత్తు , డ్వామా ,డి ఆర్ డి ఏ , మెప్మా ,మున్సిపల్, పిజిఆర్ఎస్ విభాగం తదితర శాఖల అధికారులతో వేరువేరుగా జిల్లా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా గనుల శాఖ అధికారి ఆదినారాయణ, పొల్యూషన్ బోర్డ్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా అగ్నిమాపక విపత్తు శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శైలజ, డ్వామా పిడి సలీం బాషా, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

**- : ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట తప్పకుండా సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ లో మరియు భౌతిక నిల్వలకు తేడా లేకుండా యూరియా పంపిణీని మానిటర్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే బుధవారంలోపు ఆన్లైన్ నివేదిక అందించేలా చూడాలని, యూరియా పంపిణీకి సంబంధించిన నివేదిక రోజు అందించాలన్నారు. ఉపయోగమున్నచోట యూరియా ఔట్రిచ్ క్యాంపెయిన్ చేయించాలని, ఈ క్యాంపెయిన్ కి ఎక్కువ రైతులు వచ్చేలా చూడాలని, దీనిపై మానిటర్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసీ, ఎన్పీసీఐ లింక్ పెండింగ్ పై దృష్టి పెట్టి చేపట్టాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలు కోత దశలో ఉన్నాయని, వాటి ప్రస్తుత మార్కెట్ ధరలను గమనిస్తూ సీఎం యాప్ లో క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ నమోదు చేసేలా పర్యవేక్షించాలని మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్ (ఎంఐడిహెచ్) కింద పెండింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఈ కార్యక్రమం కింద ఉద్యాన శాఖ, మార్కెటింగ్ అధికారులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రణాళిక తయారు చేసుకుని ప్రైవేట్ డీలర్లతో రైతులను కలిపేలా చూడాలన్నారు. యూరియా అవుట్ రీచ్, ఆయా శాఖల పరిధిలో జరిగే ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో ప్రతిక్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి కార్యక్రమం గురించి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీలైనంత వరకు ఒకే గ్రామంలో ఎక్కువ ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయించాలన్నారు. నేషనల్ బ్యాంబో మిషన్ (ఎన్బిఎం) లక్ష్యాలు చేరుకునేందుకు దృష్టి సారించాలన్నారు. అవుట్ రీచ్ కార్యక్రమాల్లో ఏపీఎంఐపీ అధికారి, ఆయా శాఖల అధికారులు కూడా పాల్గొనాలన్నారు. సిరికల్చర్ శాఖకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పశు కిషాన్ క్రెడిట్ కార్డులను 100 శాతం పారదర్శకంగా అందజేయాలని, ప్రతి సమావేశంలోనూ ఈ కార్డుల గురించి రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తి మరింత పెరగాలన్నారు. పెండింగ్ ఉన్న ఎంపీఎఫ్సి గోడౌన్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎంపీఎఫ్సి గోడౌన్స్ యాక్టివ్ గా ఉంటేనే పిఎసిఎస్ ద్వారా రైతులకు అనుసంధానం ఉంటుందన్నారు. జిల్లాలో 58 పిఎసిఎస్ లకు సీడ్ లైసెన్స్, ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి ఐదు చొప్పున అగ్రిటెక్ స్టార్టప్ లను గుర్తించాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలకు సంబంధించి లక్ష్యాలపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, సిరికల్చర్ ఏడి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి, ఫిషరీస్ ఎడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జీఓ188 అమలుతోనే గ్రామ పంచాయితీలు సహజ వనరుల సంరక్షణ, సుస్థిర గ్రామాభివృద్ధి సాధించవచ్చు

డిపిఓ నాగరాజు నాయుడు

అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ లో జీఓ188 అమలు, ఉమ్మడి వనరుల పరిరక్షణలో గ్రామ పంచాయితీల పాత్రను బలోపేతం చేయడంపై సమాలోచన (కాన్ఫరెన్స్ ఆఫ్ పంచాయత్స్) నిర్వహించారు. సెప్టెంబర్ 17-18 తేదీలలో ఈ కార్యక్రమాన్ని జిల్లా పంచాయితీ కార్యాలయం, ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్ షాపును, అనంతపురం జిల్లా పంచాయితీ అధికారి టి.నాగరాజు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రామ పంచాయితీ ఉమ్మడి ఆస్తుల పరిరక్షణకు ఉన్న సానుకూల అవకాశాలు, ఎదురౌతున్న సవాళ్ళు చర్చించిన ఈ వర్క్ షాప్ కార్యాచరణ ప్రణాళిక తయారీతో ఈరోజు ముగిసింది. పంచాయితీలే ప్రగతికి పట్టుకొమ్మలని, రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా గ్రామ పంచాయితీలు తమ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి, అమలుకు పూర్తి భాధ్యత తీసుకోవాలని డిపిఓ పిలుపునిచ్చారు. పల్లెప్రజల జీవనోపాధులైన వ్యవసాయం, పశుపోషణ, స్థానిక ఉపాధికి, ఉమ్మడి వనరులు ఎంతో దోహదం చేస్తాయని, గ్రామపంచాయితీలు వాటి పరిరక్షణ భాధ్యతలు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నిర్వర్తించాలని చెప్పారు. 2011 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు %+ూ% 188 ప్రకారం, 3 రకాల ఉమ్మడి ఆస్తులను నిర్వర్తించాలి. ఒకటో కేటగిరీలో గ్రామ పంచాయితీ సొంత ఆస్తులు, సమీకరించిన ఆస్తులు అనగా రోడ్లు, మురుగు కాలువలు, పశువుల కొట్టాలు, సంతలు, పార్కులు, నివేశ స్థలాల లేఔట్లనుండి వచ్చిన 10 శాతం స్థలాలు, గ్రామ పంచాయితీ కొనుగోలు చేసిన భూములు, మొదలైనవిబీ రెండవ కేటగిరీలో బహుమతులు, దానాలు, బదిలీ ద్వారా సంక్రమించిన ఆస్తులుబీ మూడవ కేటగిరీలో గ్రామ పంచాయితీ ఆధీనములో ఉంచబడిన ఆస్తులు అనగా



అన్ని రకాల త్రాగునీటి వనరులు, వాగులు, ఊటలు, కుంటలు, చెరువులు, రిజర్వాయర్లులాంటి నీటి వనరులు, త్రాగునీటి సరఫరా ట్యాంకులు, బావులు, చిన్ననీటిపారుదల వనరులు మరియు ముఖ్యంగా పంచాయితీకు స్వాధీనపరచిన పోరంబోకు భూములు, పచ్చిక బయళ్ళు, నూర్పిడి కళ్ళాలు, దహన వాటికలు, స్మశాన వాటికలు, బందెల దొడ్లు, తోపులు, మొదలైనవి. మూడవ కేటగిరీ భూములు రెవిన్యూ శాఖ, స్థానిక గ్రామపంచాయితీలు సంయుక్తంగా నిర్వహించాలి. ఇవన్నీకూడా గ్రామీణ ప్రజల సామాజిక ఆర్థిక జీవనానికి ముఖ్యమైన ఆధారాలు, వీటిని కాపాడుకొని, దురాక్రమణలను తొలగించి భావితరాలకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికలో పొందుపరచిన అంశాలు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం-1994 స్ఫూర్తితో గ్రామ పంచాయితీ పరిధిలోని సహజ వనరులను కాపాడుటకు, చట్టబద్ధంగా రాజ్యాంగ బద్ధంగా వర్తింపజేసిన అధికారాలు, హక్కులు, భాధ్యతలను నిర్వర్తించినట్లైతే పంచాయితీ పరిధిలోని ఉమ్మడివనరుల అభివృద్ధితో గ్రామ స్వరాజ్యాన్ని సాధించవచ్చని చర్చించారు. పంచాయితీరాజ్ చట్టం సెక్షన్ 42 ప్రకారం, గ్రామ పంచాయితీ అవసరాలకు అనుగుణంగా ఏ అంశం మీదనైనా స్థానిక ప్రజలతో సంయుక్త కమిటీలను ఏర్పాటుచేసుకోవచ్చని, ఉమ్మడి వనరుల పరిరక్షణకు కూడా యువకులు, రైతులు, మహిళలతో కూడిన కమిటీలను ఏర్పాటుచేసుకొని, వనరుల వినియోగానికి, నియమనిబంధనలను ఏర్పాటుచేసుకొని, పురోగతి సాధించాలని చర్చించారు, అలాగే జిల్లాలోని వివిధ గ్రామ పంచాయితీల్లో ఉమ్మడి వనరులను పరిరక్షించుకోవడానికి జరిగిన మంచి ప్రయత్నాలు, నిషేదాజ్ఞలపుస్తకం () లో ఉమ్మడివనరులను నమోదుచేసిన ప్రయత్నాలు, గ్రామ పంచాయితీల ఆస్తుల పుస్తకంలో నమోదుచేయడం, ఇలాంటి ఉమ్మడి వనరులకు సరిహద్దులు గుర్తించడంలాంటి మంచి ప్రయత్నాలను కూడా చర్చించుకొన్నారు. ఉమ్మడి వనరులవల్ల, ఎన్నో పర్యావరణ ప్రయోజనాలు, పర్యావరణ సేవలు, వ్యవసాయం, పశుపోషణ, భూగర్భజలాల అభివృద్ధి, నేలనీటి సంరక్షణ, పచ్చదనం, భూసారపెంపుదల లాంటి ఎన్నో ప్రయోజనాలు, వివిధ రకాల పళ్ళు, కాయలు, తేనె లాంటి కలపేతర వస్తువులు, ఉత్పత్తులు లభించి, రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి, అలాగే, స్థానిక జీవనోపాధులకు (సర్క్యులర్ ఎకానమీ) తోడ్పాటునిస్తూ, వ్యవస్థపై ఒత్తిడి తగ్గిస్తున్నాయని గుర్తించారు. మన అనంతపురం జిల్లాలో ఉన్న వివిధ రకాల ఉమ్మడి వనరులు, వాటి ప్రయోజనాలు, ఉమ్మడి వనరుల ప్రస్తుత పరిస్థితి, ఆ ఉమ్మడి వనరుల సంరక్షణలో పంచాయితీలకు ఎదురౌతున్న సవాళ్ళు, చట్టపరంగానూ, స్థానికంగానూ ఉన్న అవకాశాలు, అందులో ప్రజలను భాగస్వాములుచేసే అంశాల గురించి కూలంకషంగా చర్చించారు. 188 ప్రకారం ఉమ్మడివనరులను గుర్తించడానికి, వాటి పరిరక్షణ, ఆక్రమణల తొలగింపుకు, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన ఒక అత్యున్నత సాధికార కమిటీ ఉంటుంది. ఉమ్మడి వనరుల పునరుద్ధరణకు, ఉపాధిహామీ, వాటర్ షెడ్, ఇతర ప్రభుత్వ పథకాలు, అలాగే ఉమ్మడి వనరుల సంరక్షణ యాజమాన్యమునకు, మండల గ్రామ స్థాయిల్లో కమిటీల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలనుండి డిప్యూటీ లు, గ్రామ పంచాయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, అలాగే %ఖీజూ% సంస్థ ప్రతినిధులు భక్తర్ వలె, సదాశివ, స్నేహేష్, ధనశేకరన్, తులసి తదితరులు పాల్గొన్నారు.

వార్త
శుక్రవారం- 19 - సెప్టెంబర్- 2025

## మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని జరుపుకున్న నాయకులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలేపల్లి నాగరాజు






అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** అనంతపురం జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని గురువారం రోజున అనంతపురం నగరంలో వందలాది మేదర్ల సమక్షంలో ఒక పండుగల వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలేపల్లి నాగరాజు మాట్లాడుతూ ఈరోజు సెప్టెంబర్ 18 తారీకు ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా కుల గురువు శ్రీ కేతేశ్వర స్వామిని ఆరాధిస్తూ మరియు పుట్టినప్పుడు నుంచి పండు ముసలి వరకు మేదరి కుల వృత్తులపై జీవనం అవలంబిస్తున్న పెద్దవారిని గౌరవప్రదంగా సన్మానించుకుంటూ.. పోవడం ఆనవాయితీ మా మేదర్లు



రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రతి తాలుకాలో ప్రతి పల్లెలో మేదర్లు ఈ వేడుకను జరుపుకోవడం విశేషం . ఎక్కువశాతం అడవి ప్రాంతాల్లో మరియు నగర ప్రాంతాలో మురికి కాలువల పక్కన నివాసనాలు ఏర్పరచుకొని కుల వృత్తులైనటువంటి వెదురు బొంగులతో గంపలు చాటలు జల్లెడ మొదలగు సామాగ్రినీ తయారు సంచారం చేస్తూ జీవనం అవలంబించేవారు కానీ నేటి ప్రపంచంలో ప్లాస్టిక్ వస్తువుల తయారీలతో వెదురు వస్తువులకు తీవ్రమైన నష్ట వాటిల్లింది. మేదర్ల బతుకులు దుర్భరంగా మారాయి. అంతేకాకుండా కులవృత్తులు కనుమరుగవుతున్నాయి, సాంఘిక ఆర్థిక రాజకీయ విద్యారంగాల్లో వెనుకబడి పోతున్నాము అని తెలియజేస్తూ... వారి డిమాండ్లను తెలపడంమైనది

1)మేదర్లలో వెంటనే ఎస్టీలోకి చేర్చాలి 2) కనుమరుగు అవుతున్న కులవృత్తులకు ప్రత్యమ్యంగా మమ్మల్ని రైతులుగా గుర్తించి అర్హత కలిగిన వారికి మూడు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి ఇవ్వాలి 3) రాష్ట్రవ్యాప్తంగా మేము సంఘాలు నడుపుకోవడానికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలి 4) బ్యాంబు సోసైటీలు పునరుద్దించాలి 5) సాంఘిక ఆర్థిక రాజకీయ విద్యా రంగాల్లో భరోసా ఇవ్వాలి అని కోరుతూ.. ప్రధాన కార్యదర్శి పోలేపల్లి నాగరాజు జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌరవ అధ్యక్షులు కాకర్ల ప్రభాకర్ జిల్లాప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, మహేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా కమిటీ వారు నూతనంగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించినటువంటి ఓ ఆనంద్ కి స్వాగతం స్వాగతం చెబుతూ సాలువ పుష్పగుప్పంతో సత్కరించారు



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** ఈ సందర్భంగా అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు, నాగేంద్ర యాదవ్, హనుమంత్ రెడ్డి నూతనంగా రాయలసీమ జిల్లాలో ఒకటైనటువంటి అనంతపురం జిల్లాలో తొలి బాధ్యత స్వీకరించినటువంటి కలెక్టర్ కి అన్ని సహాయ సహకారాలు జర్నలిస్టు అసోసియేషన్ తరపున అందిస్తామని తెలియజేశాం. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పకుండా అసోసియేషన్ సహాయ సహకారాలు తీసుకుంటామని ఏదైనా సమస్యలు ఉన్నప్పటికీ సరే వారి దృష్టికి అన్ని రంగాలకు సంబంధించి తీసుకురావాలని తక్షణమా సమస్యలను పరిష్కారం ఇచ్చే దిశగా వెళ్తానని హామీ ఇచ్చారు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్( స్వాగతించడం పట్ల చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగ రెడ్డి సభ్యులు సుధాకర్ రెడ్డి ,ఎర్రి స్వామి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అనంతను కలిసిన జక్కంపూడి రాజా



అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన 'చలో మెడికల్ కాలేజి' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని శుక్రవారం జక్కంపూడి రాజాతో పాటు వైసీపీ నేతలు పరిశీలించనున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి అనంతపురానికి చేరుకున్న జక్కంపూడి రాజా.. అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జక్కంపూడి రాజాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. జక్కంపూడి రాజా వెంట వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## నూతన కలెక్టర్ ని పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించిన

### మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



శ్రీ సత్య సాయి జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న శ్యాంప్రసాద్ ని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు.

## జన నీరాజనం శుభాకాంక్షల వెల్లువ

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు





శ్రీ సత్యసాయి జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : ప్రజలు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కి పెద్దయెత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు. పల్లె అభిమానులు గజమాల, కేక్ కటింగ్ లతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు





శ్రీ సత్య సాయి జిల్లా, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** అనంతపురంలో కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు, పల్లె అభిమానులు మరియు పి వి కే కే కళాశాలల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు. మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అభిమానులు. పల్లె ఉమా ఘాట్ చేరుకొని నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి.

## ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్..

## ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే?



మామూలుగా హీరోలకు రెమ్యూనరేషన్ గా రూ.5, రూ.10కోట్ల నుంచి మొదలు రూ.200 కోట్ల వరకు ఉంటుంది. అయితే మన ఇండియన్ సినీ సెలబ్రిటీలలో ప్రత్యేకించి హీరోయిన్లకు రూ. 12 లేదా రూ.15 కోట్లకు మించి రెమ్యూనరేషన్ ఇవ్వరు. అయితే హాలీవుడ్ లో మాత్రం ప్రియాంక చోప్రా లాంటి హీరోయిన్స్ రూ.45 నుండి రూ.50 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు.. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే నటికి మాత్రం ఏకంగా రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వబోతున్నారట.. 530 కోట్ల రెమ్యూనరేషన్ అంటే అంతా తూచ్.. అంతా రుమర్ అని కొంతమంది ఈ వార్తలను కొట్టి పారేస్తూ ఉంటారు. కానీ బాలీవుడ్ మీడియాలో మాత్రం ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. ఒక నటికి 530 కోట్ల ఆఫర్ ఇచ్చారని అంతర్జాతీయ మీడియా తెలుపుతోంది. మరి ఆ నటి ఎవరు..? రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వడానికి ఆమెలో ఉన్న స్పెషాలిటీ ఏంటి ? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ ఇండస్ట్రీలోని ఓ నిర్మాత రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేసింది ఎవరికో కాదు హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనికి.. ఇక విషయం ఏమిటంటే.. బాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ తో ఓ సినిమా తెరకెక్కబోతుందట. అయితే ఆ సినిమా కోసం హీరోయిన్ గా హాలీవుడ్ స్టార్ హీరోయిన్ అయినటువంటి సిడ్నీ స్వీనినితీసుకోబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక సిడ్నీ స్వీని ఈ సినిమాలో నటించడం కోసం భారీ రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేశారట. ఏకంగా 45 మిలియన్ పౌండ్లు అంటే 530 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 35 మిలియన్ పౌండ్లు అంటే 415 కోట్ల రెమ్యూనరేషన్ తో పాటు 10 మిలియన్ పౌండ్లు అంటే 115 కోట్ల స్పాన్సర్షిప్ ఒప్పందాలు ఉన్నట్లు తెలుస్తోంది.. అయితే అంత భారీ ఎత్తున రెమ్యూనరేషన్ ఇచ్చి హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనిని తీసుకోవడానికి కారణం ఏంటంటే.. సిడ్నీ స్వీని ఆ సినిమాలో నటిస్తే ఆమె పాపులారిటీ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో సినిమాకి మంచి హైప్ ఉంటుంది అనే ఉద్దేశంతోనే నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.. ఇక బాలీవుడ్ నిర్మాత తీయబోయే ఆ స్టోరీలో సిడ్నీ స్వీని ఒక యువ అమెరికన్ నటి పాత్రలో నటిస్తుందని తెలుస్తోంది. అలాగే సిడ్నీ స్వీని ఓ భారతీయ సెలబ్రిటీతో ఈ సినిమాలో ప్రేమలో పడటాన్ని చూపిస్తారట. అలాగే ఈ మూవీ వచ్చే ఏడాది అనగా 2026 ప్రారంభంలో ప్యారిస్, న్యూయార్క్,లండన్, దుబాయ్ వంటి అనేక ప్రదేశాలలో షూటింగ్ చేయబోతున్నట్లు సమాచారం.. అయితే సిడ్నీ స్వీనికి అన్ని కోట్ల రెమ్యూనరేషన్ ఇస్తామని ముందుకు వస్తే మొదట ఆమె నమ్మలేదట.. కానీ ఈ ప్రాజెక్టు చాలా ఆసక్తికరంగా ఉండడంతో తన రేంజ్ మరింత పెరుగుతుంది అనే ఉద్దేశంతో బాలీవుడ్ మూవీ లో నటించడానికి ఒప్పుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.. ఇక ఈ సినిమాలో సిడ్నీ స్వీని నటిస్తే ఆ సినిమా రేంజ్ అంతర్జాతీయంగా హైప్ తెచ్చుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.అయితే ఈ సినిమాకి సంబంధించి అధికారిక ప్రకటన ఎక్కడ కూడా బయట పడకపోయినప్పటికీ ఈ వార్త మాత్రం బాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది.. ఇక హాలీవుడ్ నటి స్విడ్నీ స్వీనీ గురించి చూస్తే.. సిడ్నీ డ్రామా యుఫోరియా అలాగే బ్లాక్ కామెడీ ది వైట్ లోటస్ లోని టీవీ పాత్రల ద్వారా ఫేమస్ అయ్యింది..



## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు






మడకశిర, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అంటూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కోరారు.

## నార్పల మండలంలోని దుర్గం గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా కార్డులను అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



నార్పల మండలం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 18:** గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి, చెరువుకు నీటిని నింపించే చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ అధికారులకు సూచించాను. అదేవిధంగా గ్రామంలో కొత్త %=ా% ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చాను. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి, చారిటీ బోర్డు సభ్యుల అభ్యర్థన మేరకు నా వంతు సహకారం అందిస్తానని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చాను. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమస్యలు వివరించగా, వాటిని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాను. ఈ కార్యక్రమంలో ఆలం వెంకట నరసానాయుడు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే శివానంద, శ్రీ నాగభూషణం, శ్రీ సోమశేఖర్, గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండు సినిమాలకు ఏక కాలంలో డేట్లు కేటాయించి ముగిస్తున్నాడు. 'రాజాసాబ్' మరో నెల రోజుల్లో చిత్రీకరణ పూర్తి కానుంది. అటుపై ఆ సినిమాకు సంబంధించి ప్రభాస్ పెద్దగా స్ట్రెయిన్ అవ్వాల్సిన పనిలేదు. అనంతరం 'స్పిరిట్' కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇప్పటికే డేట్లు కూడా కేటాయించారు. ఇది మొదలయ్యే లోపు %-%ఫౌజీ%-% షూటింగ్ కూడా ఓ కొలిక్కి వస్తుంది. అనంతరం %-%కల్కి 2898%-% కూడా మొదలు పెట్టాలని డార్లింగ్ ప్లాన్ చేసుకుంటున్నాడు.

యంగ్ డైరెక్టర్ సిద్దంగా:

మరి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి ప్రభాస్ ఇచ్చిన మాట సంగతేంటి? అంటే %-%స్పిరిట్%---%కల్కి%-% మధ్యలో ప్రశాంత్ వర్మ దూరేలా కనిపిస్తున్నాడు. ఈప్రాజెక్ట్ ను కన్నడ నిర్మాణ సంస్థ హొంబలే ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో నిర్మించడానికి రెడీ అవుతుంది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తి చేసాడు. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ ని డిజైన్ చేసి రెడీగా పెట్టుకున్నాడు. ప్రభాస్ ఎప్పుడు వస్తే అప్పుడు పట్టాలెక్కిం చాలని ఎదురు చూస్తున్నాడు. షూటింగ్ కి సంబంధించి ప్రభాస్ నుంచి కూడా ఎక్కువగా డేట్లు అవసరం లేనట్లే కనిపిస్తుంది.

అదే జరిగితే ఒప్పందం రద్దు:

కేవలం మూడు నెలలు ఇస్తే షూట్ పూర్తి చేసే ప్రణాళిక తన వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో - స్పిరిట్ - తో పాటు తన సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ప్రపోజల్ ని డార్లింగ్ వద్దకు తీసుకెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ప్రభాస్ ఒకే చేస్తే గనుక వచ్చే ఏడాదే మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ అందుకు ఛాన్సెస్ చాలా తక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే %-%స్పిరిట్%-% మొదలైన నాటి నుంచి మరో సినిమా షూటింగ్ చేయకూడదు అన్నది సందీప్ రెడ్డి వంగా కండీషన్. ఆ ప్రకారమే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది.

రాజీపడే టైపు కాదు:

మళ్లీ ఇప్పుడా బాండ్ ని ప్రభాస్ బ్రేక్ చేస్తే కథ మరోలా ఉంటుంది. సందీప్ రెడ్డి ఎంత మాత్రం రాజీ పడే టైపు కాదు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతోనే తానేంటో పాన్ ఇండియాకి చూపించాడు. స్టార్ హీరోలే అతడితో సినిమాలు చేయడానికి క్యూలో ఉన్నారు. స్పిరిట్ స్టోరీ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రభాస్ కోసమే కొన్ని నెలలుగా ఎదురు చూస్తున్నాడు. మధ్యలో మరో సినిమా చేసే అవకాశం ఉన్నా? డిస్టర్బ్ కాకుడదని ఇంకొన్ని నెలలైనా ఎదురు చూసేలా ఉన్నాడు. అలాంటి డైరెక్టర్ మధ్యలోకి ప్రశాంత్ వర్మ వస్తానంటే? ఊరుకుంటాడా!

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710